మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 4 జనవరి 2024 పేజీలు 8

## భూసేకరణలో వేగవంతంగా చర్యలు



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** జాతీయ రహదారుల కింద జిల్లాకు మంజూరైన వివిధ ప్రాజెక్టుల భూసేకరణ, ఇతర పనుల పూర్తి విషయంలో ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ కేంద్ర ప్రభుత్వ జాతీయ రహదారుల సంస్థ కేంద్ర కేబినెట్ సెక్రటరీకి వివరించారు. జాతీయ రహదారులు వివిధ కేంద్ర ప్రాజెక్టుల విషయమై బుధవారం న్యూఢిల్లీ నుండి కేంద్ర ప్రభుత్వ కేంద్ర క్యాబినెట్ సెక్రటరీ తెలంగాణ రాష్ట్రంలోని జాతీయ రహదారుల సంస్థ రాష్ట్ర స్థాయి అధికారులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఇతర సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ ద్వారా మంజూరైన పనులు, రైల్వే ప్రాజెక్టుల కింద భూసేకరణ తదితర అంశాలపై ఆయన సమీక్షించగా మహబూబ్నగర్ జిల్లాకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల కింద, జాతీయ రహదారుల కింద మంజూరైన పనులు భూసేకరణ పై ఎప్పటికప్పుడు తగు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. జాతీయ రహదారుల సంస్థ జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్, డిప్యూటీ ఇంజనీరు రమేష్ బాబు, జి సెక్షన్ తహసిల్దార్ సువర్ణ, సలాం తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# ఖాకీల తీరు మారేనా



- ఐదేళ్లుగా నేతల సేవకే పరిమితం
- నేరాలు ఘోరాలను పట్టించుకోని వైనం
- ప్రభుత్వం మారగానే దర్యాప్తులో పురోగతి
- ఫ్రెండ్లీపోలీసులగానా? నేతల కాపలా దారులుగానా?

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** గత పాలకుల హయాంలో పోలీస్‌శాఖ పరువు ఎంతో దిగజారిపోయింది. ప్రభుత్వ విధానాలు మాజీ ఎమ్మెల్యేల అధికార దర్పంతో ఫ్రెండ్లీపోలీస్ కాస్తా నేతల సేవకులుగా మారారు. నేతలవద్ద పోస్టింగ్ లేఖలకోసం పైరవీలు, పోస్టింగ్‌లు వచ్చిన తర్వాత వారి ప్రాపకంకోసం పడరాని పాట్లు, గేట్ల వద్ద కాపలాదారులుగా మారడం బహిరంగ రహస్యం. ఫ్రెండ్లీ పోలీస్ అన్న దానికి కొత్తనిర్వచనం పల్కుతూ నేతల తాపేదార్లుగా మారారన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రజా ధనంతో వేతనం తీసుకుంటున్నామన్న ఆలోచనతో ఎవరైనా తమ దగ్గరకు వచ్చే వారికి న్యాయం చేద్దామన్నా పాలనను గాడీలో పెట్టేందుకు తప్పు చేసిన క్రిందిస్థాయి సిబ్బందిపై చర్యలుతీసుకోవాలన్నా పెన్ను కదలనిస్థితిలో ఉన్నతాదికారులు బ్రతుకు జీవుడా అంటూ పోస్టింగ్‌ను కాపాడుకునేందుకు తంటాలు పడే దుస్థితి ఎదర్కున్నారు. గతంలో రాజకీయ పరపతి కల్గిన కొందరు ఎస్ఐ, సిఐ స్థాయి అధికారులు సైతం ఎస్పీలను బెదిరించే స్థాయిలో నాగర్‌కర్నూల్‌లో పోలీస్ వ్యవస్థ పనిచేయడం బహిరంగ రహస్యం. నేతల ఇంటి వద్ద కాపలాకాయడం, విపక్షాల వారిని వేదించి పార్టీలు మార్పించడం, అక్రమ వ్యాపారాలు సహజ సంపదల దోపిడిదారులకు కొమ్ముకాయడం తోనే తమ పదవీ కాలాన్ని గడిపిన పోలీస్ అధికారులెందరో అన్న విషయం నాగర్‌కర్నూల్‌లో బహిరంగ రహస్యం. నేతల దోపిడీకి వంత పాడుతూనే తమ సంపాదననుకూడా భారీగా పెంచుకున్నారన్న ఆరోపణలున్నాయి. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ప్రభుత్వంపైనా, గత అధికారపార్టీ నేతలపైనా తీవ్ర వ్యతిరేకత రావడానికి ప్రధాన కారణం ఖాకీల తీరే నన్నది బహిరంగ రహస్యం. ఎవరు అధికారంలో ఉన్నా వారికి అనుకూల మైన వారికి పోస్టింగ్‌లు ఇప్పించుకో వడం సర్వసాధారణం. ప్రస్తుతం కొత్తగా ఎన్నికయిన నేతలు

2లో

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేద్దాం

**- ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి**



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు కలిసికట్టుగా ఉండి గ్రామీణ ప్రాంతాలకు అభివృద్ధి కృషి చేద్దామని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ శశికళ అధ్యక్షతన మండల సర్వసభ సమావేశం జరిగింది. ఈ సర్వసభ సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేదికలు చదివి సభ దృష్టికి విన్నవించారు. అదేవిధంగా రాంపూర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపాధ్యాయులు నిర్లక్ష్యం వహించడం వలన విద్యార్థులకు , అ ఆ లు కూడా రాక, అక్షరాస్యత పై అవగాహన లేకుండా పోయిందని రాంపూర్ ఎంపీటీసీ రవి కిరణ్ రెడ్డి సభా దృష్టికి తీసుకువచ్చారు. ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల గురించి పర్యవేక్షణ లేదని సర్పంచులు ,ఎంపీటీసీలు ఎంఈఓ ను నిలదీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాలలో ఉన్న అధికారులు వెంటనే సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. 15 రోజులకు ఒకసారి మండలంలో ఎమ్మెల్యే పర్యటిస్తానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ పారుపల్లి కృష్ణయ్య, తాసిల్దార్ భరత్ గౌడ్, ఎంపీడీవో జయరాం, మండలసర్పంచుల సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, సర్పంచులు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తా

- విద్యార్థులు మంచి చదువు చదివి ఐఏఎస్, ఐపీఎస్‌లు కావాలన్నదే నా కోరిక
- సొంత నిధులతో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి
- బాలానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్యక్రమం ప్రారంభం
- హర్షం వ్యక్తం చేసిన కళాశాల అధ్యాపకులు విద్యార్థులు






**బాలానగర్ మేజర్‌న్యూస్:** జడ్చర్ల నియోజకవర్గంలో విద్యారంగానికి అధిక ప్రాధాన్యతను ఇస్తానని ప్రభుత్వ కళాశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని సహాయ సహకారాలు అందిస్తానని విద్యార్థులు మంచి చదువులు చదివి ఐఏఎస్ ఐపీఎస్ లు కావాలన్నదే నా దృఢమైన కోరిక అని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు జడ్చర్ల నియోజకవర్గంలోని ఐదు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కుటుంబ పరిస్థితులు ,ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యాహం భోజనం తెచ్చుకోలేక కళాశాలకు సక్రమంగా హాజరు కావడం లేదనే విషయాన్ని గుర్తించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి నియోజకవర్గంలోని ఐదు ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న సుమారు 1300 మంది విద్యార్థుల ఆకలి తీర్చడం కొరకు బుధవారం బాలానగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే సొంత నిధులతో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేను రాజకీయాలలో డబ్బులు సంపాదించడం కోసం రాలేదనీ ప్రజలకు నిరుపేద కుటుంబాల పిల్లలకు సేవ చేయాలనే లక్ష్యంతో

మిగతా 2లో

## అభివృద్ధి పేరుతో...
# అంతా దోచేశారు

- పదేళ్ల బీఆర్ ఎస్ పాలనలో పేదోడికి న్యాయం జరగలేదు
- ఇందిరమ్మ రాజ్యం లో అర్హులందరికి అభివృద్ధి ఫలాలు
- ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** అభివృద్ధి ముసుగులో బీఆర్ ఎస్ పార్టీ అంతా దోచేసిందని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. బుధవారం పెద్ద మందడి, గోపాల్ పేట, పెబ్బేరు మండలాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత పదేళ్ల తెలంగాణ పాలనలో అభివృద్ధి ముసుగులో నాయకులు అందిన కాడికి దోచేశారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.గత తెలంగాణ పాలనలో అభివృద్ధి అనేది జరగలేదని, కేవలం నాయకుల ఆస్తులు పెంచుకోవడానికి అభివృద్ధి మంత్రం జపించారే తప్ప ఎక్కడ అభివృద్ధి పై దృష్టి సారించలేదనిఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లకు సంబంధించి గత నెల 29వ నుంచి జనవరి 6వ తేదీ వరకు సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ చేస్తుందన్నారు. ప్రతిపక్ష నాయకులు చేసే అనవసరపు మాటలను పట్టించుకోకూడదని, లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరించిన 100 రోజుల్లో సమస్యకు పరిష్కారానికి కావలసిన ఏర్పాట్లు చేస్తుందని ఆయన చెప్పారు. గత పాలనలో గ్రామాలు అన్నివిధాల అభివృద్ధి చెంది ఉంటే గ్రామ గ్రామాన వేలాది దరఖాస్తులు ఎందుకు చేసుకుంటున్నారని ఆయన

మిగతా 2లో

## ఖాకీల తీరు మారేనా

(మొదటిపేజీ తరువాయి)

ఇందుకు అతీతులేంకాదు. ఐతే పోలీసుల పనితీరును ప్రజా సమస్యల పరిష్కారానికి ,శాంతి భద్రతలు సవ్యంగా ఉండేందుకు అధికా శాతం వినియెగించుకుంటే నేతల పాలనకు వన్నె తెస్తుందని ప్రజల మన్ననలకు కూడా అవకాశం ఉంటుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్త మవుతున్నది. ప్రభుత్వం మారగానే నాగర్‌కర్నూల్‌లో వెలుగు చూసిన ఓ సీరియల్‌కిల్లర్ దర్యాప్తు సంచలనం రేపింది. ఇదేగాక నేతల కంచి గరుడ సేవలో పోలీస్ అధికారులు దర్యాప్తులో చూపిన నిర్లక్ష్యం తప్పిపోయిన మైనర్‌బాలికల కేసు దర్యాప్తు ఒక్క అడుగుకూడా ముందుకు సాగక పోవడం చివరికి కాలమే పరిష్కారంగా సదరు బాలికలు నెలల తర్వాత సురక్షితంగా ఇంటికి చేరడం మచ్చుకు ఓ చిన్న ఉదాహరణలు మాత్రమే నంటున్నారు. ఎన్నికల కమీషన్ ఉత్తర్వులను పక్కదారి పట్టించి తమ అడుగులకు మడుగులు వత్తే పోలీస్ అధికారులను ఎంపిక చేసిన చోట్ల నియమించుకున్నా నగదు బహిరంగంగా వారి సమక్షంలోనే పంపిణి చేసినా నేతలకు అధికారులకు పరాభవం తప్పలేదు. ఇది వంత పాడే అధికారులకు అధికారమదంతో విర్రవీగిన నేతలు వారి అనుచరగణానికి పెద్దగుణపాఠంగా భావిస్తున్నారు.

## విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తా

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. కళాశాల అభివృద్ధికి సంబంధించి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని కళాశాలలో ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యాభ్యాసాన్ని సక్రమంగా అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాలలో మినరల్ వాటర్ నిమిత్తం ఎమ్మెల్యే 50వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కళాశాలలో మౌలిక వసతులకు తాను అన్ని విధాలుగా సహాయ సాహకారాలు అందిస్తానని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అధ్యాపకులకు సూచించారు అనంతరం విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు మధ్యాహ్నం భోజనం కార్యక్రమం పట్ల కళాశాల అధ్యాపకులు విద్యార్థులు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పేరుతో అంతా దోచేశారు

(మొదటిపేజీ తరువాయి)

ప్రశ్నించారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఆరు గ్యారెంటీ పథకలలబ్ధి చేకూరుతుందని, ఎవరు ఎలాంటి అపోహలకు గురికాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పోలికే పహాడ్ సర్పంచ్ రాజు, జడ్పిటిసి భార్గవి, సింగల్ విండో డైరెక్టర్ రఘు, మాజీ ఎంపీపీ ప్రభావతమ్మ, మాజీ సర్పంచ్ సత్యశీల రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ అశోక్ రెడ్డి, పెద్దమందడి సర్పంచ్ వెంకటస్వామి, ఎంపీపీ రఘు ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సత్యారెడ్డి, ఎంపీడీఓలు, తహసిల్దారు,వివిధ శాఖల అధికారులు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## లోక్‌సభ సాధారణ ఎన్నికల ప్రచార సామగ్రి, ధరల పట్టిక తుది జాబితా విడుదల

### - జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు

**గద్వాల మేజర్ న్యూస్ :** జిల్లాలోని వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లోకసభ సాధారణ ఎన్నికల ప్రచార సామాగ్రి ధరల పట్టిక తుది జాబితానువిడుదల చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు తెలిపారు. బుధవారం జిల్లాలోని ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో రాబోయే లోకసభ సాధారణ ఎన్నికలు- 2024 కోసం రాజకీయ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు సమావేశం అయ్యారు. లోకసభ ఎన్నికల ప్రచార సామాగ్రి రేట్ల తుది జాబితాను రాజకీయ ప్రతినిధులకు వివరించారు. ఎన్నికల్లో నిలబడే రాజకీయ పార్టీల అభ్యర్థులు పాటించాల్సిన ఎన్నికల నియమావళిని చదివి వినినిపించారు. అనంతరం కొత్త ఓటర్ లిస్టు జాబితాను షెడ్యూల్ ప్రకారం అప్ డేట్ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. అన్ని మండలాల్లో తప్పులున్న ఓటర్ల తొలగింపు, కొత్త ఓటర్ల మార్పులు, చేర్పులు బీఎల్ఓలు, ఈఆర్ఓలు చేస్తున్నారని తెలిపారు. జనవరి 6న లోకసభ ఎన్నికల ఓటర్ల సవరణ జాబితా విడుదల అవుతుందని అన్నారు. జనవరి 22 వరకు సవరణ జాబితాపై వచ్చిన ఫిర్యాదులు, సమస్యలను స్వీకరిస్తామని అన్నారు. ఫిబ్రవరి 8న తుది జాబితా విడుదల అవుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సీ సెక్షన్ అధికారి నరేష్, వివిధ రాజకీయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చెవి ముక్కు గొంతు సమస్యలకు ఉచిత వైద్య శిబిరం

**పాలమూరు మేజర్ న్యూస్ :** రేపు షాద్నగర్ పట్టణంలోని ఈశ్వర కాలనీ హిల్స్ హాస్పిటల్ లో చెవి ముక్కు గొంతు సమస్యలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నామని అంజనీ స్పీచ్ ఇయరింగ్ క్లినిక్ ఆడియాలజిస్ట్ స్పీచ్ తెరపిస్టు ఆర్ సతీష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీ నుండి ఆరవ తేదీ వరకు కొనసాగే ఉచిత వైద్య శిబిరంలో చెవిలో నుండి చీము కారుట, చెవి ముక్కు గొంతు సమస్యలు, మాటలు రాణి పిల్లలకు, వయసు తో పాటు వచ్చే వినికిడి సమస్యలకు అధునాతన పరికరాలతో ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి తక్కువ ధరకే నాణ్యమైన మిషిన్లు అందజేయడం జరుగుతుందని ప్రకటనలో పేర్కొన్నారు. షాద్నగర్ పట్టణవాసులు పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సతీష్ రెడ్డి కోరారు.

# పార్టీలకతీతంగా పథకాలను అందిస్తాం

## : కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** పేదల శ్రేయస్సుకోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి తెలిపారు తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఆరు గ్యారెంటీలకు సంబంధించి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో నీ ఎంపీడీవో కార్యాలయం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను వారి చేతుల మీద పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు గతంలో టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుంటేనే కళ్యాణ్ లక్ష్మి చెక్కులు సంక్షేమ పథకాలు ఇచ్చే దుర్మార్గపు పరిస్థితులు ఉండేవని ఆయన తెలిపారు కానీ కాంగ్రెస్ ప్రజా పాలనలో పారదర్శకంగా అర్హులకే సంక్షేమ పథకాలు అందిస్తామని ఆయన తెలిపారు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆ గ్యారంటీలను అమలు చేసే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు కులమత తేడా లేకుండా పార్టీలకు అతీతంగా నిరుపేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని పెన్షన్ లేని వారికి పెన్షన్లు ఇవ్వడం జరుగుతుంద న్నారు అంతకుముందు తహాసిల్దార్ సి. కృష్ణయ్య ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి బొకే ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి వైస్ ఎంపీపీ కె సుమతి ఎంపిటిసి ఉషారాణి మండల కోఆప్షన్ సభ్యులు మహమూద్ అప్పంపల్లి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి తహసిల్దార్ సి .కృష్ణయ్య ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి దమగ్నాపూర్ నెల్లికొండి.సర్పంచ్ లు హనుమంత్ రెడ్డి వెంకటేష్ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ మాజీ కోఆప్షన్ సభ్యులు జి జి పౌలు గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జి ప్రతాప్ మండల కాంగ్రెస్ నాయకులు.యస్ శేఖర్ ఎద్దుల మధుసూదన్ రెడ్డి అనిల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు ఎస్ ఆర్. సం సోన్. రామలింగం. హరీష్. గౌస్. బషీర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయులపై సస్పెన్షన్ ను తక్షణమే ఎత్తివేయాలి : కలెక్టర్‌కు టీఎస్ యుటిఎఫ్ వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల కళాశాలలో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యకు ఉపాధ్యాయులను బాధ్యులను చేస్తూ 5 మంది ఉపాధ్యాయులు ఒక సెక్యూరిటీగార్డును సస్పెండ్ చేయడం సరి కాదని వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తి వేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.వెంకటేష్, కే.రవికుమార్, గురుకుల పాఠశాలల మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ సృజన కో -కన్వీనర్ జావేద్, బుధవారం కలెక్టర్ రవి నాయక్ ని కలసి వినతిపత్రం అందజేశారు. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న రామ్ రెడ్డి అనే విద్యార్థి కుటుంబ సమస్యలు, తల్లి అనారోగ్యంపై బెం గతో ఒకటవ తేదీ తెల్లవారుజామున మూడు గంటలకు అందరూ నిద్ర పోయిన సమయంలో తరగతి గదిలో ఫ్యానుకు ఉరివేసుకొని మరణించినట్లు సీసీ కెమెరా ఫుటేజ్ లో ఉన్నా, అవి ఏవీ పట్టించు కోకుండా ఉపాధ్యాయులను బలి పశువులను చేయడం శోచనీయమని, విద్యా బోధన చేయాల్సిన ఉపాధ్యాయులు వాచ్మెన్,సెక్యూరిటీ గార్డ్ డ్యూటీలను నిర్వహించాల్సిన పరిస్థితి దాపురించిందని వివరించారు. సంబంధం లేని అంశాలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేసి బలి చేయడం సరైనది కాదని అన్నారు. అన్ని గురుకుల పాఠశాలలకు కేర్ టేకర్లను, వార్డెన్లను, సైకాలజిస్టులను ఇతర సిబ్బందిని నియమించి గురుకుల ఉపాధ్యాయులపై ఉన్న మానసిక, భౌతిక వత్తిళ్లను తగ్గించాలని లేనిచో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన చే డుతామన్నారు.

## గ్రామాలలో ప్రజా పాలనలో దరఖాస్తులు ఇవ్వండి : తాసిల్దార్ మంజుల



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజా పాలనలో ప్రజలు దరఖాస్తులు ఇవ్వాలని మండల తాసిల్దార్ మంజుల అన్నారు. బుధవారం రోజు మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలనలో తాసిల్దార్ మంజుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేద ప్రజల కొరకు ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టడం జరిగిందని వాటికి సంబంధించిన దరఖాస్తులను ప్రజా పాలనలో పేద ప్రజలు ఉపయోగించుకొని అధికారులకు ఇవ్వాలన్నారు. గ్రామాలలో ప్రజల వద్దకే ప్రజా పాలన సభలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ఏ ఒక్క పేద కుటుంబం నష్టపోకుండా ప్రతి ఒక్కరు లబ్ధి పొందే విధంగా దరఖాస్తు ఫారాలలో నమోదు చేసిన ఫారాలను ప్రజాపాలన లో అధికారులకు ఇవ్వాలని తాసిల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ మండలం మైనార్టీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏం,ఏ,షాలు, గ్రామ ఉపసర్పంచ్ రాముడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దిలేటి ,మురళి, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ రబ్బాని



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని జూనియర్ కళాశాలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ రబ్బాని స్థానిక నాయకులు కళాశాల యాజమాన్యం తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూనియర్ కళాశాలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కుటుంబాల పరిస్థితులు ఆర్థిక ఇబ్బందుల వల్ల మధ్యాహ్న భోజనం తెచ్చుకోలేక కళాశాలకు సక్రమంగా హాజరు కాలేకపోతున్నారు ఇట్టి విషయాన్ని గుర్తించిన జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మిడ్జిల్ జూనియర్ కాలేజీలో చదువుతున్న సుమారు 260 మంది విద్యార్థులకు ఆకలి తీర్చడం కొరకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారని నిరుపేద కుటుంబాల పేద పిల్లలకు సేవ చేసే దృక్పథంతో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ఎండి గౌస్ నరసింహ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి అశోక్ మండల అధ్యక్షులు హరి గౌడ్ ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షులు శ్రీశైలం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య అధ్యాపకులు నర్సింలు జనార్దన్ రెడ్డి నవీన. విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వలక్ష్యం : జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి



**వంగూరు మేజర్‌న్యూస్ :** నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పిటిసి కెవియన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోల్కంపల్లి చౌదర్పల్లి నిజాంబాద్ తిప్పారెడ్డిపల్లి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించి ఆరుగ్యారెంటీల అమలుకై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కెవిఎన్ రెడ్డిఆయా గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రజాపాలన కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్మయి ఎంపీఓ కృష్ణసర్పంచులు చెన్నయ్య భాలస్వామివేముల శిరీష వెంకటేశ్వరరావు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండిత్ రావు అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య వేమారెడ్డి భాస్కర్ రెడ్డి తిరుమలయ్య సతీష్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలు చేసేందుకు బుధవారం ఉల్లిగుండం గ్రామంలో ప్రజాపాలన నిర్వహించరు ఇట్టి కార్యక్రమంలో అర్హులైన లబ్ధిలాదారులతో ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు ఎంపిటిస్ కిషన్ రావు సర్పంచ్ కిష్టారెడ్డి తిరుపతి కాంగ్రెస్ పార్టీ గ్రామ యువ నాయకులు పోలీస్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ



**మాగనూర్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలఅమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిలాదారులతో ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా బైరంపల్లి గ్రామపంచాయతీ లబ్ధిదారులతో డిప్యూటీ తాసిల్దార్ అమీర్ ఆధ్వర్యంలో దరఖాస్తులు తీసుకున్నారు. సర్పంచ్ మంజుల రాఘవేంద్ర, పంచాయతీ సెక్రెటరీ ఆంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ సురేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ మహదేవ్, రికార్డ్ అసిస్టెంట్ వెంకటయ్య, ఏఈఓలు ప్రవీణ్ కుమార్, శివ, ఏలియా, ఎంపిటిసి ఎల్లారెడ్డి, ఉప సర్పంచ్ నవీన్, పురుషోత్తం గౌడ్, సైదేశ్, బసవరాజ్, ఆనంద్, మల్ల గౌడ్, అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తంగేలా ఆల్వాల్ రెడ్డి కుమారుడు బీటెక్ విద్యార్థి బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో మూడు రోజుల క్రితం మృతి చెందాడు విష యం తెలుసుకున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి బుధవారం ఆయన నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు వారి కుమారుడు మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య. డిసిఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు పిట్టల మురళి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండుయాదవ్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి. నాయకులు ప్రీతం శ్రీనివాసులు మల్లయ్య జగన్‌గౌడ్ శంకర్‌నర్సింలు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించాలి :దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలోని ముచ్చింతల గ్రామానికి చెందిన దేవరకద్ర మార్కెట్ వైస్ చైర్మన్ దశరథ్ రెడ్డి అన్న హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ నీ కోరారు.

## మధ్యాహ్న భోజనం పెట్టి గొప్ప మనస్సు చాటుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి





**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని 5 ప్రభుత్వ కళాశాలలో చదివే 1300 మంది పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని తన సొంత నిధులతో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవాబ్ పేట మండల పరిధిలోని యన్మంగండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని తన సొంత డబ్బులతో మధ్యాహ్న సమయంలో ఏ ఒక్కరు అర్ధాకలితో చదువులు కొనసాగించొద్దు అని సదుద్దేశంతో అందరు కడుపునిండా భోజనం చేసి మంచిగా చదువుకోవాలని లక్ష్యంతో పేద విద్యార్థులకు చదువుకోవడమే భారంగా ఉన్న కుటుంబాలకు అండగా ఉంటానని ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి అన్నారు.దీంతో పాటు కళాశాల ఆవరణలో ప్రహారీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు త్వరలో విడుదల చేస్తామని తెలిపారు.మరుగు దోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామని చెప్పారు.భోధన తరగతులకు సంబంధించిన కొన్ని వస్తువులు కొనుగోలు చేసి త్వరలో పంపిణీ చేస్తామని అన్నారు.తాను విద్యార్థులకు చదువు కోసం ఎంత ఖర్చు అయినా భరిస్తానని పేద విద్యార్థులకు అండగా ఉంటానని సూచించారు.ఎంఎల్యే గెలుపొందిన అతి తక్కువ సమయంలో ఇంత పెద్ద పెట్టుబడికి ముందుకు రావడం హర్షించదగ్గ విషయం అని పలువురు ప్రముఖులు, మేధావులు ప్రజల మాటల నుండి శభాష్ అనిపించుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ సిబ్బంది ఆధ్వర్యంలో ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డిని ఘనంగా సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.తమ కళాశాల విద్యార్థుల తరపున ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డికి రుణపడి ఉంటామని ప్రిన్సిపాల్ శంకర్ ఆనందం వ్యక్తం చేశారు.

## అయిజలో ఐపీఎల్ క్రికెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు





**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి ఆట స్థలంలో నిర్వహిస్తున్న ఐపీఎల్ – 8 (అయిజ ప్రీమియర్ లీగ్) ను బుధవారం అట్టహాసంగా విష్ణువర్ధన్ రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే విజయుడు ప్రారంభించారు. ఐపీఎల్ నిర్వహిస్తున్న నిర్వాహకులు ఎమ్మెల్యే విజయుడికి చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలతో నృత్యాలతో ఘన స్వాగతం పలికారు, అనంతరం విజయుడు మాట్లాడుతూ యువత ఆరోగ్యానికి రహస్యం ఆటలు అని తెలిపారు అలాంటి ఆటలను ప్రతి ఒక్క యువకుడు ఉత్సాహంగా ముందుకు వచ్చి ఆడితే వారి ఆరోగ్యంతో పాటు మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు. సీజన్ నిర్వాహకుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ఏడు సీజన్లను పట్టణ పరిధిలో ఏ ఆటంకాలు లేకుండా విజయవంతంగా నడిపిస్తూ వస్తున్నామని అందుకు కృషి చేస్తున్న ఆటగారికి యువకులకు నా యొక్క కృతజ్ఞతలు, ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి ప్రధాన పాత్ర పోషిస్తున్న స్పాన్సర్స్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ ప్రజలు అట్టహాసంగా జరుగుతున్న ఐపీఎల్ లీగ్ చూసి ఆనందించి విజయవంతం చేయవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజ మునిసిపల్ చైర్మన్ చిన్న దేవన్న, ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుడు రమేష్ ,క్రీడాకారులు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ జీవన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందించడంలో వైద్య సిబ్బంది అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని, గత ఏడాది కంటే మెరుగైన సేవలు అందేలా చూడాలని ఆస్పత్రి సూపర్నెంట్ డాక్టర్ జీవన్ కోరారు. కార్యక్రమంలో హెచ్ ఓ డి లు డాక్టర్ రాం కిషన్, రాధ, ఆర్ఎంవో సునీత, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, నర్సింగ్ ఆఫీస్ సిబ్బంది ఆఫీసర్స్ ఫార్మసీ సూపరిడెంట్ ఫార్మసీ సూపర్వైజర్స్, ఫార్మసిస్టులు, సానిటేషన్ అండ్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ



**మక్తల్ రూరల్ మేజర్ న్యూస్ :** మక్తల్ మండల పరిధిలోని దాసర్ దొడ్డి గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన లబ్ధిలాదారులతో ఆరు గ్యారెంటీలను పకడ్బందీగా అమలు చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా దాసర్ దొడ్డి గ్రామపంచాయతీ లబ్ధిదారులతో తహసిల్దార్ సువర్ణ రాజ్ ఆధ్వర్యంలో దరఖాస్తులు తీసుకున్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్న దాసరి నర్సిములు, ఉప సర్పంచ్ వాడ్వట్ రంగప్ప, యంపీటీసీ తిమ్మప్ప, పంచాయతీ సెక్రెటరీ శారద, ఆర్ఐ విజయ్ కుమార్, టైపిస్ట్ శ్రీదేవి, జూనియర్ అసిస్టెంట్లు రంజిత్, శ్రీనివాసులు, కవిత, మడుగువెంకట్రాములు,గుళ్ళ రాజు, కటికలి శ్రీనివాసులు,ఆశ వర్కర్లు పార్వతమ్మ, గవినోళ్ళ వెంకటమ్మ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకము నిధులు వెంటనే విడుదల చేయాలి

### - తెలుగుదేశం పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి



**మక్తల్ రూరల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడము ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కానీ కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ పతాకాలకు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కొత్తగా వివాహం జరిగిన ఎస్సీ ,ఎస్టీ, బీసీ మైనార్టీలు దరఖాస్తు చేసుకున్నారు. ఆరు నెలలు గడుస్తున్నా వారికి ఈ పథకం అందలేదు. దరఖాస్తులు ఎలక్షన్ కోడ్ రావడం వలన పెండింగ్ లో ఉన్నాయి. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతూ డిసెంబర్ 7న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఆ తేదీ తర్వాత వివాహం చేసుకున్న జంటలు ఈ పథకానికి అర్హులని వారికి అందిస్తామని అన్నారు. గతంలో వివాహము చేసుకున్న బీద జంటలు దరఖాస్తు చేసుకున్న వారు దిగులు చెంది చాలా ఇబ్బంది పడుతున్నారు. కావున ప్రభుత్వం పాత దరఖాస్తులను విచారణ చేసి నిధులు విడుదల చేసి బీద కుటుంబ జంటలను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ తరపున కోరుచున్నాము అని తెలుగుదేశం పార్టీ పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గం మాజీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి అన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
4 జనవరి 2024

## ఇంటింటికి రాముడి అక్షింతలు



**పానగల్, మేజర్ న్యూస్:** అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలకు మండల కేంద్రంలోని బుధవారం రామాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామలింగేశ్వర స్వామి ఆలయం నుంచి గ్రామంలోని పురవీధుల గుండా అక్షింతలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అయోధ్య రామ మందిర అక్షితలను పంపిణీ చేశారు. ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రామ మందిర నిర్మాణ ఘట్టం చివరి దశకు చేరుకుందని ఈనెల 22న అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో రామచంద్రుడి విగ్రహ ప్రతిష్టాపన జరగనుందని తెలిపారు. ఈనెల 22న గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఇంటిని శుద్ధి చేసుకుని ఐదు ద్వీపాలను వెలిగించి అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని టీవీలలో వీక్షించాలని రామాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్ రెడ్డి, ఎంపీటీసీ హైమావతి, రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రాము యాదవ్, కోశాధికారి రాఘవేందర్ గౌడ్, సభ్యులు బ్రహ్మయ్య, పరుశరామ్, నరేష్ రెడ్డి, వేణు, మహేష్ వెంకటస్వామి, మణికంఠ, బాలు,మనమోని రాజు, అంజి, రవి,రాజేష్, కరుణాకర్ రెడ్డి, అంజి,స్వామి, రాము, మన్యం తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ఆరు గ్యారెంటీల దరఖాస్తు ప్రక్రియ



**రేవల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు గ్యారెంటీల పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది బుధవారం చీర్కపల్లి, బండరాయిపాకుల గ్రామాల్లో పజాపాలన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ దేశ్య నాయక్ అధ్యక్షత వహించారు. చీర్కపల్లి గ్రామంలో రేవల్లి తహసిల్దార్ లక్ష్మీదేవి, బండరాయిపాకుల రేవల్లి ఎంపీడీవో సుజాతతో కలిసి ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుండి చిరకపల్లి గ్రామంలో 468 దరఖాస్తులు వచ్చాయని, బండరాయిపాకులలో 402 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తులు చేసుకొని వారు ఇంకా ఎవరైనా ఉంటే వారు ఆయా గ్రామాల్లో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వద్ద దరఖాస్తులు ఇవ్వవచ్చని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమం ఈ నెల 6 వరకు కొనసాగుతుదని తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది,విద్యుత్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు అక్షింతల పంపిణీ



**లింగాల మేజర్‌న్యూస్:** అయోధ్య శ్రీ రామ పూజిత అక్షింతలను గడపగడపకు పంపిణీ చేసినట్లు బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం తెలిపారు. బుధవారం అప్పాయిపల్లి గ్రామంలో అయోధ్య నుండి వచ్చిన పరమ పవిత్ర పూజిత అక్షింతలకు స్థానిక హనుమాన్ దేవాలయంలో పూజలు చేశారు.అనంతరం గ్రామంలో నిర్వహించిన కలశ ,పూజిత అక్షంతల శోభయాత్రకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. జనవరి 22వ తేదీన అయోధ్యలో జరిగే బాలరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో పండుగ వాతావరణంలో ఉత్సాహాలు నిర్వహించాలని ఆయన సూచించారు. ఆ రోజు రాత్రి ప్రతి ఇంటి ముందు కనీసం ఐదు దీపాలు వెలిగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గార్లపాటి కాశీనాథం ,ఆలయ కమిటీ అధ్యక్షులు రవీంద్ర చారి, మాజీ ఉప సర్పంచ్ మార్కం పర్వతాలు, శివ ప్రసాద్, మల్లేష్, తులసిరామ్, అశోక్, బాలయ్య, ప్రవీణ్ ముదిరాజ్, హుస్సేన్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ బదిలీపై వెళ్లడం బాధాకరం : సర్పంచ్ శేషన్ గౌడ్



**ఉండవెల్లి మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సంగారెడ్డి కి బదిలీ పై వెల్తున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా కు కలెక్టర్ గా ఎంతో సేవలందించిన సందర్భంగా వల్లూరు క్రాంతి బదిలీ పై వెళ్లడం బాధాకరమని కంచుపాడు సర్పంచ్ చేసిన గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.

## నిరుపేదలు, అర్హులకు ప్రధాన్యత ఇవ్వాలి - వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి



**పెబ్బేర్ మేజర్ న్యూస్ :** ప్రజలకు అందించడంలో అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తి పారదర్శకంగా వ్యవహరించాలని పథకాల అమలు లో ఎటువంటి అవకతవకలు తావు లేకుండా చూడాలని నిరుపేదలకు అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలని వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి సూచించారు ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం వచ్చిన కొన్ని రోజుల్లో రెండు ప్రధానమైన స్కీములను అమలు చేశామని మిగతా వాటిని కూడా అమలు చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నారని ప్రజలు ఈనెల6 వరకు పెబ్బేర్ మండల పరిధి పంచాయతీ కార్యాలయాలలో దరఖాస్తులను సమర్పించుకోవాలని సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవారికి అందుతాయని ఇందులో ఎలాంటి అపోహాలకు పెట్టుకోవద్దని అదేవిధంగా శగాపూర్ గ్రామాన్ని ఎమ్మెల్యే మెగా రెడ్డి దత్తకు తీసుకుంటున్నాని శగాపూర్ ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి,జెడ్పిటిసి పద్మ వెంకటేష్, వైస్ ఎంపీపీ బాలచంద్రారెడ్డి,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పట్టణ నాయకులు,అక్కి శ్రీనివాస్ గౌడ్ ,విజయ వర్ధన్ రెడ్డి,సర్పంచ్ రవికుమార్, పాతపల్లి సర్పంచ్ రవీందర్ నాయుడు, వెంకటరమణ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు,పుట్ట తిరుపతయ్య,కావలి గోవింద్, సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్,భగవంతు నాయుడు, పాల్గొన్నారు.

## రబీ మొక్కజొన్నలో కత్తెర పురుగు చీడ, రైతులు జాగ్రత్తగా పడాలి : వ్యవసాయ అధికారి అనిల్ కుమార్



**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో బుధవారం కె వి కె మాదనపురం శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి యం ఎ ఫిరోజ్ మొక్క జొన్న పొలాలను సందర్శించడం జరిగింది. శాస్త్రవేత్త రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కత్తెర పురుగు నివారణ గురించి తెలపడం జరిగింది. కత్తెర పురుగు గుర్తింపు చిహ్నాలు, గొంగళి పురుగు ముఖంపై తిరగబడిన "వై" ఆకారంలో తెల్లని చారను కలిగి ఉండును. గొంగళి పురుగు ఉదర భాగంలో ఆఖరి ఖండితంపై నల్లటి 4 చుక్కలు చతురస్రాకారంలో (::) ఉంటుంది, మొక్కజొన్న పంటను నష్టపరచు విధానం , మొదటి దశ గొంగళి పురుగులు ఆకులపై పత్రహరితాన్ని గోకి తింటూ ఆకులపై రంధ్రాలను చేస్తుంది. ఇటువంటి రంధ్రాలు ఆకులపై నిలువుగా కనిపిస్తాయి. గొంగళి పురుగు పెరిగేకొద్ది ఆకుల చివరల నుండి తింటూ ఆకులను కత్తిరించినట్లుగా కనిపిస్తూ ఆకులను పూర్తిగా తినివేయుట గమనించవచ్చు. ఆకు సుడులను మరియు కాండాన్ని కూడ తొలచి రంధ్రాలను చేసి పంటను నష్టపరుస్తుంది. మొక్కజొన్న కంకి మరియు లేత కండె భాగాన్ని కూడా తిని నష్టపరుస్తుంది. కత్తెరపురుగు నివారణకు లోతు దుక్కులు దున్నుకోవడం వలన పురుగు యొక్క కోశస్థ దశలు నాశనం అవుతాయి అని,పంట చుట్టూ నాలుగు వరుసలు నేపియర్ గడ్డిని ఎర పంటగా వేసుకోవాలి. ఎకరానికి 4-5 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసుకోవాలి. గ్రుడ్ల సముదాయాలను గుర్తించి ఏరివేసి నాశనం చేయాలి. కత్తెర పురుగు గ్రుడ్లను ఆశించే ట్రైకోగ్రామ బదనికలను ఎకరానికి 20,000 చొప్పున పొలంలో విడుదల చేయాలి. గ్రుడ్లను గమనించిన వెంటనే ఎకరానికి ఒక లీటరు వేపనూనెను లేదా 5% వేప గింజల కషాయాన్ని పిచికారీ చేయాలి. తొలిదశ గొంగళి పురుగులను నివారించుటకు ఎకరానికి 500 మి.లీ. క్లోరిఫైరిఫాస్ లేదా 400 మి.లీ. క్వినాల్ఫాస్ మందులను పిచికారీ చేసుకోవాలి. గొంగళి పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటే ఎమామెక్టిన్ బెంజోయేట్ 5 ఎస్.డి. 80 గ్రా. లేదా స్పైనోశాడ్ 45% ఎస్.సి. 60మి.లీ. ఎకరానికి సుడులు లేదా మొవ్వు లోపలి ఆకులు పూర్తిగా తడిచేటట్లు పిచికారీ చేయాలి. అవసరాన్ని బట్టి 2 నుండి 3 సార్లు మందును పిచికారీ చేయాలి. ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు 10 కిలోల తవుడు ం 2 కిలోల బెల్లం మరియు 2 లీటర్ల నీరు కలిపి 24 గంటల పాటు పులియబెట్టి, ఆ మిశ్రమానికి 100గ్రా. థయోడికార్బ్ మందును జోడించి సాయంత్రం వేళల్లో సుడులు, పత్రగుచ్ఛం,మొవ్వులో వేయాలి. ఈ పురుగు యొక్క ఉనికిని రైతులు ఎప్పటికప్పుడు గమనిస్తూ, సరైన యాజమాన్య పద్ధతులను సరైన సమయంలో పాటించి, ఈ పురుగు యొక్క ఉధృతిని మరియు పురుగు వలన కలిగే అపారమైన నష్టాన్ని నివారించవచ్చు. రైతులకు ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలను మరియు పురుగు మందులు అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి యం ఎ ఫిరోజ్, రైతులు పాల్గొనడం జరిగింది.

## కరాటే పోటీలలో శ్రీ వివేకానంద విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ




**రేవల్లి మేజర్ న్యూస్ :** గత నెల 31వ తేదీన ఉమ్మడి మండల కేంద్రం గోపాల్పేట్ లోని పద్మావతి గార్డెన్లో జరిగిన కరాటే విద్యార్థులకు కరాటే మాస్టర్ ఆర్ సురేందర్ ఆధ్వర్యంలో కరాటే పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో నాగపూర్ గ్రామంలో గల శ్రీ వివేకానంద విద్యానికేతన్ విద్యార్తులు మంచి ప్రతిభ కనబరిచి, ఎల్లో బెల్ట్ లు పొందారు. అందులో జి ధనుష్, జి లాస్య, జి మాహతి,డి దీక్షిత్, ఏ సుజన శ్రీ,ఎన్ ప్రహర్ష, ఎండి మధిహ,ఎన్ నక్షత్ర ఉన్నారు, వీరందరికీ పాఠశాల యాజమాన్యం తరఫున బుధవారం పాఠశాల చైర్మన్ జి శ్యాం సుందర చారి ఆధ్వర్యంలో పోటీలో గెలిచిన విద్యార్థులకు ఎల్లో బెల్టులు, మెడల్స్ , ప్రశంస పత్రాలు అందించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి పోటీలు ఎంతో సాయపడతాయని అలాగే పలు పథకాలు సాధించి తమ పాఠశాల యొక్క పేరు ప్రతిష్టను పెంచినందుకు విద్యార్థిలకు ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో స్కూలు కరస్పాండెంట్ ప్రియాంక, ప్రిన్సిపల్ మల్లేష్, ఉపాధ్యాయులు పర్వతాలు, నూర్జాన్ బేగం, సింధు, వేణు, మాధవి, శ్రావ్య, సైదులు, శివయ్య, లతా, రాజు, చందు, సోనీ, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పర్దిపురంను ప్రత్యేక గ్రామ పంచాయితీగా చెయ్యాలి

### - ఎమ్మెల్యే విజయుడుకి వినతిపత్రం ఇచ్చిన పర్దిపురం గ్రామస్థులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల్ జిల్లా అయిజ మున్సిపాలిటీ పరిధిలోని పర్దీపురమును ప్రత్యేక గ్రామపంచాయతీగా చేయాలని ప్రచారంలో ఎమ్మెల్యే విజయుడికి వినతిపత్రం ఇవ్వగా చేస్తామని చెప్పి హామీ ఇచ్చారు ఇప్పుడు ఇచ్చిన హామీని గెలిచిన ఎమ్మెల్యే విజయుడు నిలబెట్టుకోవాలని పరిధిపురం గ్రామస్తులు ఈరోజు వినతిపత్రం ఇచ్చారు. ఆ మేరకు గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులను పై అధికారులతో మాట్లాడి వేగవంతం చేయాలని గ్రామస్తులు విజయుడికి తెలిపారు. ఈ సందర్భంగా పరిధి పురం గ్రామస్తులు భగత్ సింగ్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ మేము కోరుకున్నట్లుగా పరిధి పురం గ్రామపంచాయతీగా చేస్తామని మాట ఇచ్చిన ఎమ్మెల్యే విజయుడు ఆ మేరకు చేస్తారని మాకు గట్టి నమ్మకం ఉందని ఆ మేరకు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కృషి కూడా ఉంటుందని మేము ఆశిస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురువ గోవిందు, లేత మహేష్, శ్రీకాంత్, సుధాకర్, ప్రకాష్ గౌడ్, గోవర్ధన్, శ్రీను తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చదువుతూనే బంగారు భవిష్యత్

### - శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి




**కోయిలకొండ మేజర్ న్యూస్:** విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ చైర్మన్ నరేందర్ జి తెలిపారు. బుధవారం మండలంలో ఉన్న పారుపల్లి గ్రామపంచాయతీలోని శ్వేతా విద్యా మందిర్ హైస్కూల్లో నూతన సంవత్సరం 2024 క్యాలెండర్లు అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్వేతా విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సు హారా, ఉపాధ్యాయులు నజీర్, అభిలాష్, నరేందర్ ,వెంకటేష్, కవిత, రజిత, నవనీత ,వసంతా, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పాలనలో అభివృద్ధి శూన్యం



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గత పదేండ్ల టిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందలేదని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి అన్నారు గోపాలపేట మండలం పలికేపాడు గ్రామంలో ప్రజా పాలల్లో కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు గత టిఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి చెందితే గ్రామ గ్రామాన వేలాది దరఖాస్తులు ఎందుకు చేసుకుంటున్నారని తెలిపారు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి నిరుపేదకు ఆరు గ్యారెంటీ పథకాలు లబ్ధి చేయకూడదు అని ఎవరు ఎలాంటి అపోహలకు గురికాకూడదని ఆయన వివరించారు గత పాలకుల అభివృద్ధి ముసుగులో నాయకులు అందిన కాడికి దోచేశారని అభివృద్ధి అనేది జరగలేదని న్ని కేవలం నాయకులు ఆస్తులు పెంచుకోవడానికి అభివృద్ధి మంత్రం జపించారే తప్ప ఎక్కడ అభివృద్ధిపై దృష్టి సారించలేదని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధించి గత నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు సమస్యల పరిష్కారానికి గ్రామ గ్రామాన అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ అధికారులు చేపట్టాలని గ్రామస్తులు వారికి కావలసిన ప్రభుత్వ పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు . పోలికే పహాడ్ సర్పంచ్ రజిని జెడ్పిటిసి మందా భార్గవి సింగిల్ విండో డైరెక్టర్ రఘు యాదవ్ మండల ప్రత్యేక అధికారి రమణ మాజీ ఎంపీపీ ప్రభావతమ్మ మాజీ సర్పంచ్ సత్య శిలా రెడ్డి తాసిల్దార్ శ్రీనివాసులు ఎంపీడీవో హుస్సేన్ అప్ప అశోక్ రెడ్డి తదితరులున్నారు.

## నేషనల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ డా. మల్లు రవి కలిసిన చెన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రేవల్లి మేజర్ న్యూస్:** బుధవారం హైదరాబాద్ జూబీ హిల్స్ లో నేషనల్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మల్లు రవి ని చెన్నారం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం మల్లు రవి కి షాలువ కప్పి పూల బొకె తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. గుంటి సురేదర్, ముద్దం రమేశ్వర్ రెడ్డి, గోపాల మధు, పాశం గోపాల్ ,యాలాల మహేష్ ,గోపాల ఈశ్వర్, డోల్ రాము, ఆవుట రాములు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కోడిగంటి రాంచందర్.

## కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామసభలు



**పానగల్, మేజర్ న్యూస్ :** అభయాసం 6 గ్యారంటీల పథకానికి లబ్ధిదారులను గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన గ్రామసభలు పానగల్ మండలంలో కొనసాగుతున్నాయి. బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని మహ్మదాపూర్ మల్లాయిపల్లి గ్రామాలలో గ్రామసభలు కొనసాగాయి. మండలంలోని గ్రామాలలో కొనసాగుతున్న గ్రామసభలను మండల ప్రత్యేక అధికారి మత్స్య శాఖా ఏడి రెహమాన్, తహసిల్దార్ రామ్బాయి ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురాం ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ లు పర్యవేక్షించారు. మండల కేంద్రంలో 953 దరఖాస్తులు అందగా మహ్మదాపూర్ గ్రామంలో 716, మల్లాయి పల్లి లో 237 వచ్చాయని ఇన్చార్జ్ ఎంపీడీవో రఘురాం తెలిపారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ హుండీ లెక్కింపు రూ 57 లక్షలు



**అలంపూర్ మేజర్‌న్యూస్:** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాల హుండీ లెక్కింపు చేయగా రూ 57 లక్షల 99 వేల 176 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో సురేందర్ కుమార్ తెలిపారు. బుధవారం రోజు ఈ ఉండి లెక్కింపును దేవాదాయ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ పర్యవేక్షణలో లెక్కింపు చేశారు. ఆలయ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆలయ ధర్మకర్తలు లెక్కింపును పరిశీలించారు. ఉండి లను లెక్కింపు చేయగా ఉండిలో 70 తులాల మిశ్రమ వెండి, 65 గ్రాముల 200 మిల్లీగ్రాముల మిశ్రమ బంగారం లభించినట్లు పాలకమండలి తెలిపారు. ఉండి ద్వారా వచ్చిన ఆదాయమును స్థానిక కో-ఆపరేటివ్ బ్యాంకులో జమ చేసినట్లు పాలకమండలి తెలిపారు. బ్యాంకు మేనేజర్ అంజలి, అసిస్టెంట్ మేనేజర్లు వెంకటేశ్వర్లు, వెంకటకృష్ణారెడ్డి, పాలకమండలి సభ్యులు వెంకట నారాయణ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, వెంకటేష్, అడివప్ప, కేశన్న, ఆలయ ప్రధాన అర్చకుడు, పాలకమండలి ఎక్స్ ఆఫీసులో సభ్యులు ఆనంద్ శర్మ ,ఆలయ సిబ్బంది చంద్రయ్య చారి, రాజేష్ పాల్గొన్నారు.

# సారు... మా గ్రామానికి బస్సు రాదా?

### - గ్రామాలకు చేరని పల్లె వెలుగులు - ఉచిత బస్సులు ఎందుకని ప్రశ్నిస్తున్న గ్రామాల మహిళలు




**ఉండవెల్లి మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గారెంటీలో ఒకటి ఉచిత మహిళా బస్సు ప్రయాణం ఈ పథకం బాగానే ఉన్నా కానీ పల్లెటూర్లకు చేరని పల్లె వెలుగుల బస్సుల పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పల్లెటూరు మహిళలు తమ గ్రామాలకు రోడ్లు ఉన్న కానీ ఇంకా మాకు బస్సులు రాకపోవడం వెనుక అంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పల్లెటూరు నుండి పట్నం రావాలంటే ఆటోల వైపే చూడాల్సిన పరిస్థితి దాపరిచిందన్నారు. కరోనా కంటే ముందు ప్రతి పల్లెకి బస్సులు చేరేవని కరోనాకాలం తర్వాత పల్లెలకు బస్సులు పంపించడమే మానేశారని వాపోతున్నారు. పథకం అద్భుతంగా ఉన్న తమ దరి చేరినప్పుడు వీటి వల్ల లాభం ఏమిటి అని వ్యక్తం చేస్తున్నారు. అనేక ప్రాంతాల ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం బయటికి వెళ్లాలంటే ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. కేవలం జాతీయ రహదారులపై మాత్రమే మారముల ప్రాంతాల నుండి ప్రజలు విద్యార్థులు నానా తంటాలు పడి ప్రధాన రహదారులకు చేరుకున్న సమయానికి ఆర్టీసీ బస్సులు రాక, పల్లెల నుండి మండల నియోజకవర్గ జిల్లా రాష్ట్ర కేంద్రాలకు చేరుకునే ప్రయత్నంలో మళ్లీ ప్రైవేట్ వాహనాలపై ఆధారపడే పరిస్థితి ఉంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తుంది.ప్రభుత్వ నిర్ణయం బాగానే ఉన్నా అసలు బస్సులు రాని పల్లెల నుండి మహిళలు బస్సు ప్రయాణం ఎలా చేస్తారనే ప్రశ్న తలెత్తుతోంది. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పల్లె వెలుగు బస్సులు మొత్తం ప్రధాన పట్టణాలకు పరిమితం కావడంతో ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించే ప్రజలు అధిక రవాణా చార్జీలతోఅనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాలకే కాదు కొన్ని మండల కేంద్రాల్లో కూడా బస్సు సౌకర్యం లేదంటే అతిశయోక్తి కాదు. నూతన సర్కార్ మహిళా సౌలభ్యం కోసం అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం హర్షించదగ్గదే కానీ, ఆ పథకం సంపూర్ణంగా అమలు జరిగి ప్రతి మహిళకు న్యాయం జరగాలంటే ప్రతి పల్లె వెలుగు రావాలని ప్రభుత్వం దానిపై దృష్టి సారించాలని పల్లెటూరు గ్రామాల మహిళలు కోరుతున్నారు. పల్లెకు పల్లె వెలుగు రావడం వల్ల ప్రజలకు విద్యార్థులకు కూడా చాలా మేలు జరుగుతుందని సురక్షిత ప్రయాణం కూడా అందుతుందని ఆర్థిక నష్టం కూడా జరగదని అంటున్నారు. ఈ విషయమై కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు త్వరగా తీసుకొని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పల్లెల్లో ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించేలా చూడాలని మహిళలు అంటున్నారు. అలంపూర్ నియోజకవర్గం లోని 124 గ్రామ పంచాయతీ ల్లో 57 గ్రామాలకు ఆర్టీసీ బస్సు తిరగడం లేదు. ముఖ్యంగా ఉండవెల్లి మండలంలో 16గ్రామ పంచాయతీ లకు బొంకూర్ మినహా మిగిలిన 15పంచాయతీలకు బస్సు సర్వీస్ లేవు. గ్రామాలు ఆంధ్రప్రదేశ్ దగ్గరగా ఉండటం తో కొన్ని గ్రామాలకు కర్నూల్ డిఫో కు చెందిన బస్సులు తిరుగుతున్నాయి.

## ఆధార్ కేంద్రాలు వెంటనే పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలి

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూలు జిల్లాలో ఆధార్ కేంద్రాలు బంద్ చేయడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఆధార్ కేంద్రాలను ఓపెన్ చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఏవో కు బుధవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వరదం పర్వతాలు మాట్లాడుతూ జిల్లాలో కేవలం 16 కేంద్రాలు మాత్రమే పనిచేస్తున్నాయని వివిధ కారణాలతో అనేక ఆధార్ కేంద్రాలను బంద్ చేశారని వాటిని వెంటనే ఓపెన్ చేయాలని జిల్లా అధికారులను కోరారు ప్రతి ప్రభుత్వ పథకానికి ఆధార్ తప్పనిసరి అని చెప్పడం వల్ల ఈరోజు ఆధార్ అవసరం విపరీతంగా పెరిగిందని ఆధార్ లో మార్పులు అప్డేట్ లేకపోవడం వల్ల పేదలు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని నాగర్ కర్నూల్ నియోజకవర్గం 5 మండలంలో ఒక్క ఆధార్ కేంద్రం కూడా పనిచేయడం లేదని దీనివల్ల రోజుల తరబడి ప్రజలు ఆధార్ అప్డేట్ కోసం పడిగాపులు కావాల్సి వస్తుందని వెంటనే జిల్లా అధికారులు చొరవ చూపి అదనంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుంపల్లి అశోక్ పాల్గొన్నారు.

## స్త్రీనిధి సిబ్బంది సమస్యల పరిష్కారం కై మంత్రి సీతక్కను కలిసిన జిల్లా అసోసియేషన్ నాయకులు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** మహిళా సమాఖ్యల భాగస్వామ్య సంస్థ స్త్రీనిధిలో పనిచేస్తున్న సిబ్బంది క్షేత్ర స్థాయి లో ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం నాగర్ కర్నూల్ జిల్లా స్త్రీనిది ఎంప్లాయి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పంచాయతీరాజ్ ,మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వేల కోట్ల అవుట్బాండింగ్ కలిగి ఉన్న స్త్రీనిది సంస్థలో సిబ్బంది చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని, మహిళా సిబ్బంది కనీస సౌకర్యాలు లేని స్థితిలో విధులు నిర్వహించాల్సి వస్తుందని, క్షేత్రస్థాయిలో సమన్వయానికై తగు స్థాయిలో సూచనలు లేని కారణంగా రికవరీ నానాటికి తగ్గిపోతున్నదని దీని కారణంగా సంస్థ మనుగడకే ముప్పు ఏర్పడుతున్నదని, మిగిలిన వ్యవస్థలతో పూర్తి సమన్వయం ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కమ్యూనిటీ బ్యాంకుగా స్త్రీనిధిని ప్రోత్సహిస్తున్నందున మిగతా వాణిజ్య బ్యాంకుల కన్నా స్త్రీనిది సంస్థకు మొదటి ప్రాధాన్యత ఉండేలా స్పష్టమైన ఆదేశాలు ఇప్పించాలని కోరారు. మంత్రి సీతక్క స్పందిస్తూ సిబ్బంది సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని స్త్రీనిది సంస్థ కార్యకలాపాలపై ఇటీవల సమీక్ష నిర్వహించడం జరిగిందని రానున్న రోజుల్లో సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

## ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలి

### - ప్రజా పాలనలో 769 దరఖాస్తులు వచ్చాయి
### - మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మున్సిపాలిటీలోని ప్రజా పాలనలో 769 దరఖాస్తులు వచ్చాయని ప్రతి ఒక్కరు దరఖాసులను ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోవాలని అల్లంపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమన్నారు. అల్లంపూర్ లోని బుధవారం ఒకటవ, రెండవ వార్డులలో ప్రజా పాలనను అల్లంపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమ్మ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల కొరకు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని పర్వత ఉన్న ప్రతి ఒక్క పేదవారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. బుధవారం రోజు ఒకటవ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో 20049 దరఖాస్తులు ఇతరులు 73 మొత్తం 32 దరఖాస్తులు రావడం జరిగిందని, అలాగే రెండవ వార్డులో ప్రజా పాలనలో 374 దరఖాస్తులు ఇతరములు 73 దరఖాస్తులు వచ్చాయని మొత్తం 447 దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. రెండు వార్డులలో ఒకేరోజు మొత్తం 769 దరఖాస్తులు వచ్చాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఒకటవ వార్డు కౌన్సిలర్ పుష్పలత ,కౌన్సిలర్ ఇంతియాజ్ అలీ, కో ఆప్షన్ సభ్యురాలు నాగ లక్ష్మమ్మ, డాక్టర్ రాజన్న, ధర్మరాజు, రజిని బాబు, నరసింహ రామకృష్ణ, పెద్దబాబు, జానయ్య ,సురేష్ ,రాజేష్ బుచ్చన్న అంబేద్కర్ కాలనీ అధ్యక్షుడు హిమ కుమార్ ,మున్సిపల్ సిబ్బంది షరీఫ్ అహ్మద్ నారాయణ రామాంజనేయులు యాదగిరి భారతి రూపప్రియ ఆర్పీలు బాలరాజు ప్రశాంతి చిన్నమ్మ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ఏరు దాటిన తర్వాత తెడ్డు తగిలేసిన చందంగా కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల కుటుంబాలను అవమానించిందని మలిదశ తెలంగాణ ఉద్యమ కారులు మండ్ల దేవన్న నాయుడు అన్నారు. బుధవారం ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత చారి తల్లి శంకరమ్మ కు సముచిత స్థానం కల్పిస్తామన్నా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని ఆయన చెప్పారు. కాంగ్రెస్ తెలంగాణ ఉద్యమకారుల పోరాటాన్ని గుర్తిస్తుందని, వనపర్తి జిల్లాల్లో తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు ఈ ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందని భావిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకత్వంతో త్వరలో నామినేటెడ్ పదవి ఉద్యమ కారుల కుటుంబాలకు ఇస్తానని ముఖ్యమంత్రి చెప్పడం సంతోషదాయకమన్నారు. ఇందులో భాగంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, అమరుల కుటుంబానికి పెన్షన్, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజాపాలన కార్యక్రమంలో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారని ఆయన చెప్పారు. ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆయన చెప్పారు.

## ప్రజాపాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు



**అయిజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీలో ఈ రోజు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు ప్రజలకు పలు సూచనలు చేశారు అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల కొరకు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోవాలని మేము బిఆర్ఎస్ పార్టీలో తిరుగుతామో మాకు పథకం వస్తుందో రాదో అని సందేహపడకుండా ప్రభుత్వం అనేది కేవలం కాంగ్రెస్ కార్యకర్తల కోసం మాత్రమే లేదని రాష్ట్ర ప్రజలందరి కొరకు ఉన్నదని మీకు గుర్తు చేస్తున్నానని తెలిపారు కాబట్టి ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలుపుతున్నాను. దరఖాస్తులు తీసుకునే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సవ్యంగా ప్రజలకు వచ్చిన సందేహాలను నివృత్తి చేస్తూ దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు ఎమ్మెల్యే విజయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐజ మున్సిపల్ చైర్మన్ చిన్న దేవన్న, కమిషనర్ నిత్యానంద్, ఏ ఈ గోపాల్ మేనేజర్ రాజేష్ కుమార్ బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు ప్రజలు మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## మహిళ కనబడుటలేదు : పోలీసులకు ఫిర్యాదు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్‌పేట మండలంపరిధిలోని గురుకుంట గ్రామానికి చెందిన అనసూయమ్మ (46) గత కొన్ని రోజులుగా కనబడుటలేదు అని తన తమ్ముడు పోలీసులకు ఫిర్యాదు చేశారు అని హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య తెలిపారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**వెల్దండ మండల:** కేంద్రానికి చెందిన మల్లె పల్లి బాలరాజు. మంగళవారం విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన బాధిత కుటుంబాన్ని బుధవారం సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్. తన వ్యక్తిగతంగా 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఆయన వెంట. రమేష్. భరత్ గౌడ్. శ్రీను. మల్లేష్ తదితరులు ఉన్నారు.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ల ఏరియా లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 370 వాహనాలను సీజ్

### - జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** కొత్త సంవత్సరం నుండి ప్రతి పోలీస్ స్టేషన్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి అనగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, సగం నెంబర్ వున్న వాహనాలు మరియు సరైన నెంబర్ లేనటువంటి 370 వాహనాలను గుర్తించి అట్టి వాహనాలను సీజ్ చేసాము, రోడ్డుపైకి వచ్చి బండి నడపాలంటే సరైన నెంబర్ ప్లేట్ కలిగి ఉండి డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉంటేనే రోడ్డుపైకి వచ్చి బండి నడపాల్సిందిగా ఆదేశాలు జారీ చేయడం అయినదని జిల్లా ఎస్పీ అన్నారు లేకపోతే ఇలాగే స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాలను సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**వెల్దండ.** టీఎస్ యుటిఎఫ్ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో స్థానిక ఎంపీడీవో శ్రీనివాసులు మండల విద్యాధికారి శంకర్ నాయక్. టీఎస్ యుటిఎఫ్ స్టేట్ మెంబర్ చెన్నయ్య ల చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగభూషణం జర్నల్ సెక్రెటరీ రవి. ఉపాధ్యాయులు. యాదగిరి. రాము. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లా కలెక్టర్ గా బిఎం. సంతోష్

**గద్వాల మేజర్‌న్యూస్:** తెలంగాణలో పలువురు ఐఏఎస్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. గద్వాల జిల్లా కలెక్టర్ గా పనిచేస్తున్న వల్లూరు క్రాంతిని సంగారెడ్డి జిల్లాకు బదిలీ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. టీఎస్పీఎస్సీలో అదనపు కార్యదర్శిగా పనిచేస్తున్న 2017 ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన బీఎం. సంతోష్ ను గద్వాల జిల్లా కలెక్టర్ గా నియమిస్తున్నట్లు తెలిపారు.

## సావిత్రిబాయి ఆశయాలు కొనసాగించాలి

### - కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు











**అల్లంపూర్ మేజర్‌న్యూస్:** సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. బుధవారం రోజు కెవిపిఎస్ అలంపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజు మాట్లాడుతూ అట్టడుగుల మహిళల విద్య అభివృద్ధికి సావిత్రిబాయి ఎనలేని కృషి చేశారని అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు టిఎస్,ఎంఆర్‌పిఎస్, ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని రెడ్డి పోగు ప్రేమదాస్ అన్నారు. ఈరోజు జాతీయ ఉపాధ్యయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. వెంకటేష్, మద్దిలేటి, నాగరాజు, చంటి, రాజు, కిరణ్, పాల్గొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ హరిజనవాడ హైస్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. సామాజిక సేవ సమితి డైరెక్టర్ బి నరసింహ అధ్యక్షతన జరుగాక ఎనిమిది హైస్కూలు పాఠశాలలను ఉపాధ్యాయులను ఘనంగా శాలువా మెమొంటో ఇచ్చి సత్కరించారు. కస్తూర్బా స్కూల్ విద్యార్థులను రాష్ట్రస్థాయి కరాటేలో గెలుపొందిన వారికి మహనీయుల పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అశోక్ కుమార్, సామాజిక సేవా సమితి కార్యదర్శి కె నాగరాజు ,కోశాధికారి ఏ మేలమా, డైరెక్టర్లు వెంకట్రామయ్య శెట్టి, ఆశన్న, బాబు సాబ్, ఉపాధ్యాయులు బై రోజు రాజశేఖర్, నాగరాజు, మద్దిలేటి, మాలిక్ భాష, తదితరులు పాల్గొన్నారు. అల్లంపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏజిఎంసి ఎన్ రాముడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీనియర్ అధ్యాపకులు దేవేందర్ రెడ్డి మాట్లాడారు. కళాశాలలోని మహిళాఅధ్యాపకురాలైన సృజన, సుధారాణి, వెంకటరాణిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి రాజు, రామచంద్రయ్య, రఘువీరు కుమార్, ఎం రాముడు, వేణుగోపాల్, నాన్ టీచింగ్ సిబ్బంది ,శ్రీనివాసులు, రాఘవేందర్ ,వెంకటేష్ ,తదితరులు ఉన్నారు.

**వంగూరు మేజర్‌న్యూస్:** మండలంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో జడ్పిటిసి కెవిఎన్ రెడ్డి పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం టీఎస్ యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కిరణ్మయి ఎంఈఓ శంకర్ నాయక్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పండితరావు అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్య వేమారెడ్డి కృష్ణారెడ్డియుటిఎఫ్ రాష్ట్ర నాయకులు చిన్నయ్య లింగమయ్య కెవిపిఎస్ జిల్లా నాయకులు పరశురాములు రాజా నరేంద్ర రావు జంగయ్య బక్కయ్య జంగయ్య తిరుమలేష్ కృష్ణయ్య సాయి రమేష్ భాస్కరరావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

**తిమ్మాజిపేట, మేజర్ న్యూస్ :** బుధవారం మండల విద్యాశాఖ అధికారి కె శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు హాజరయ్యారు. అంతకుముందు మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారి ఆరు నెలల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయ విధినిర్వహణలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన కొందరు మహిళా ఉపాధ్యాయినీలను డీఈవో సన్మానించరు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్ ఎంపిటిసి లీలావతి ఎంపీడీవో కరుణశ్రీ మండల నోడల్ అధికారి సత్యనారాయణ శెట్టిఆయా కాంప్లెక్స్ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు తిరుపతి రెడ్డి నర్సింహ్మారెడ్డి ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు క్రీడల్లో రాణించాలి : డిఆర్డిఏ ప్రాజెక్టు అధికారి నర్సింగరావు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** దివ్యాంగులు కూడ క్రీడల్లో రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా %ణ=ణూ% ప్రాజెక్టు అధికారినర్సింగ్‌రావు అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మైదానములో బుధవారంక్రీడా పోటీలను జెండా ఊపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరక్టర్ నర్సింగ్ రావు, %డ%స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల అధికారిణి వెంకట లక్ష్మీలు మాట్లాడారు. దివ్యాంగులు కూడ మండల, జిల్లా, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని విజయకేతనం ఎగురవేసి కీర్తి ప్రతిష్టలు చాటాలని తెలిపారు. దివ్యాంగుల క్రీడ పోటీల్లో జిల్లా నలుమూలల నుంచి వచ్చి వివిధ రకాల ఆట-పోటీలలో పాల్గొన్నారు. సీనియర్, జూనియర్ మేల్ %డ% ఫీమేల్ క్రీడాకారులు పరుగు పందెం, జావెలిన్ త్రో, షార్ట్ పుట్, విల్ చైర్ రన్నింగ్ పందెం, చదరంగం, క్యారంబోర్డ్ తదితరు క్రీడా పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చూపించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జిల్లా మానిటర్ కమిటీ సభ్యులు కందనూల్ నిరంజన్, రాజశేఖర్, దివ్యాంగుల సంఘము టౌన్ అధ్యక్షుడు భీమ్ సాగర్, కొల్లాపూర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి నారాయణమ్మ, దివ్యాంగులు నిర్మల, లక్ష్మీ, శిరీష, బాలపీరు తో డిఆర్డీఓ, డిడబ్లూఓ, సీడబ్లూసీ, సీడీపీఓ, డిసీపీయూ, హూమన్ హబ్, చైల్డ్ హెల్ప్ లైన్, పీఈటీ ల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి : పీయువీసీ ప్రొ లక్ష్మి కాంత్ రాథోడ్




**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** బుధవారం పాలమూరు యూనివర్సిటీ క్రీడామైదానం లో పీజీ మొదటి సంవత్సర విద్యార్థులకు ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వనించారు.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాథోడ్ హాజరై పీ యూ ను ఎంచుకున్న విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు ఎవ్వరు కూడా భయపడకుండా ఉండాలని, క్యాంపస్ లో సౌకర్యలను సద్వినియోగం చేసుకోవాలని, లైబ్రరీ లో పోటీ పరీక్షల బుక్స్ అందుబాటులో ఉన్నాయని, అకాడమి తో పాటు పోటీ పరీక్షలలో రాణించాలని అన్నారు. ప్రముఖ సైకోలాజిస్ట్ వీరేందర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లోను కాకుండా ఏదో ఒక వ్యాపకం లో ఉండాలని, ఫోన్స్ కు దూరంగా ఉండాలని, తీవ్ర ఒత్తిడి ఉంటే కౌన్సిలింగ్ తీసుకోవాలని, తల్లితండ్రుల ఆశలు నెరవేర్చాలని అన్నారు. సీనియర్ న్యాయవాది సంధ్యారాణి మాట్లాడుతూ, సీనియర్ విద్యార్థులు జూనియర్స్ ను ర్యాగింగ్ చెయ్యకూడదని, మనోభావాలు దెబ్బ తినేటట్టు ప్రవర్తిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. రిజిస్ట్రార్ గిరిజ మాట్లాడుతూ, గ్రామీణ విద్యార్థులకు ఇంటి పై బెంగ ఉంటుందని, అలాంటి విద్యార్థుల పట్ల అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. కార్యక్రమం లో వివిధ డిపార్ట్మెంట్స్ డీన్స్ ప్రొ రాజేష్, ప్రొ దీప్ల నాయక్, ప్రొ చెన్నప్ప, పరీక్షల నియంత్రణ అధికారి డా రాజ్ కుమార్, ఆడిట్ సెల్ డైరెక్టర్ డా మాదుసూదన్ రెడ్డి, రీసెర్చ్ సెల్ డైరెక్టర్ ప్రొ పిండి పవన్ కుమార్, అడ్వొకేట్ రాజ్ కుమార్ యాదవ్, ప్రిన్సిపాల్స్ డా చంద్రకిరణ్, డా సుజాత, డా బషీర్ అహ్మద్, అధ్యాపకులు డా అర్జున్ కుమార్, డా భూమయ్య, డా పర్వతాలు, గాలేన్న మరియు యూనివర్సిటీ కాలేజీ విద్యార్థులు, పీజీ సెంటర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిభాయిపూలే జయంతి

**లింగాల, మేజర్ న్యూస్ :** దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, రచయిత్రి సావిత్రి భాయి పూలే 193వ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబటి పల్లి గ్రామంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ మండల నాయకులు బంగారయ్య మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న లింగ వివక్షతను రూపుమాపడానికి జీవితకాలం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు వాడల భీముడు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బంగారయ్య, అంబెద్కర్ సంఘం ఉపాధ్యక్షులు సుధాకర్, గ్రామ నాయకులు బాలరాజ్ ,గ్రామ మహిళలు శాంతమ్మ, జ్యోతి, చంద్రకళ, గ్రామ వివోలు సైదమ్మ, రేణుక, గ్రామ యువకులు కృష్ణయ్య, రాముడు, చిన్న, ఉసెంధర్, మహేష్ ,రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

***మహిళా అక్షరాస్యతతోనే సమాజ అభివృద్ధి***

***– కరస్పాండెంట్ వి.రాజమహేందర్ రెడ్డి***

**తెలకపల్లి మేజర్‌న్యూస్:** మహిళల అక్షరాస్యత తోనే సమాజ అభివృద్ధి సాధ్యమని సి ఎల్ ఆర్ విద్యాసంస్థ కరస్పాండెంట్ వి. రాజ మహేందర్ రెడ్డి అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని సిఎల్ఆర్ విద్యాసంస్థలో భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు, స్త్రీవిద్యా వ్యాప్తి కోసం అహర్నిశలు కృషిచేసిన విద్యా వనిత సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఏం ప్రకాష్ రెడ్డి అధ్యాపకులు టీ. చంద్రకళ, బాబయ్య, భాస్కర్ రెడ్డి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

***పూలేను మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి : జడ్పీటీసీ వెంకట్రామమ్మ***

**చిన్నంబావి** మండల కేంద్రంలో ఈ రోజు భారత దేశ మొదటి ఉపాధ్యాయిని జయంతి సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో సావిత్రిబాయ్ పూలే పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ రమాదేవి, ఉపాధ్యాయులు ఉమమహేశ్వరి, ప్రశాంతి, రాధ విద్యార్థులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బుధవారం రిషి జూనియర్ కళాశాలలో సెమినార్ ఏర్పాటు చేశారు . ముఖ్య అతిథిగా ఐద్వా జిల్లా కార్యదర్శి వి. పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్ హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నందు ,శ్రీనాథ్, నాయకులు మల్లేష్ రాము, స్వప్న రాధిక ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** బీసీ మేధావుల సంఘం ఆధ్వర్యంలో మహబూబ్నగర్ పట్టణంలోని డైట్ కళాశాలలో బుధవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా టీచర్స్ డిబోరా జిహెచ్ఎం మరియు జయంతి జిహెచ్ఎం రఫియా బేగం డైట్ లెక్చరర్ అయిషా సుల్తానా, డైట్ లెక్చరర్ వీరికి శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో బీసీ మేధావుల సంఘం ఉపాధ్యక్షులు భాస్కరయ్య, నియాఖత్ అలీ, నిషార్ హైమద్ మరియు లక్ష్మణ్ ,రామకృష్ణ, సత్యనారాయణ, అన్సార్ మరియు డైట్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

***అశ్విని రమాదేవికి సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు ప్రదానం***

**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్ :** నాయీ వనితా మండలి అధ్యక్షురాలు అశ్విని రమాదేవి కి సావిత్రి బాయి పూలే పురస్కారం లభించింది. భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని బిసి మహిళా సంఘం ఆధ్వర్యంలో బుధ వారం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన సావిత్రి బాయి పూలే 193వజయంతి వేడుకల్లో వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న మహిళలకు పురస్కారాలు ప్రదానం చేశారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సావిత్రి బాయి పూలే 193వ జయంతి ఉత్సవాల కమిటీ చైర్ పర్సన్ బి. మణి మంజరిల చేతుల మీదుగా మహబూబ్ నగర్ కు చెందిన అశ్విని రమాదేవికి సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి ప్రతిభా పురస్కారం –2024 ను ప్రదానం చేశారు. కార్యక్రమంలో నాయీ మిత్ర మండలి రాష్ట్ర కన్వీనర్ అశ్విని చంద్రశేఖర్, బిసి కులాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

***ఘనంగా సావిత్రి భాయ్ పూలే జయంతి : ప్రిన్సిపాల్ రవికుమార్ గౌడ్***

కౌకుంట్ల మేజర్ న్యూస్: కేంద్రంలోని పొలైట్ మాడల్ స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కథలయ్య యాదవ్, శ్రీనివాసులు, ఆనంద్, అధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సావిత్రిబాయి పూలే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగారెడ్డి తహసిల్దార్ రాజు నాయక్. మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆర్ఐ రామాంజనేయులు మహిళా సంఘం అధ్యక్షురాలు యాదమ్మ గ్రామ మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

**పాలమూరు మేజర్ న్యూస్:** కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను సిఐటియూ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి ఆదివిష్ణు వర్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కురుమయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాణిక్యం రాజు మాట్లాడారు. కార్యక్రమంలో కెవిపిఎస్ టౌన్ కార్యదర్శి ఆదివిష్ణు, నాయకులు శీను, భారతమ్మ, పుష్ప, లక్ష్మీ,చంద్రకళ, నజ్మా బేగం, నవాజ్ పాల్గొన్నారు.





















***సామాజిక విప్లవకారిణి సావిత్రీబాయి పూలే***

***–ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డి. రాజు***

మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రం లో ఏఐఎస్ఎఫ్ ఆఫీసులో 193 వ జయంతి సందర్భంగా బుధవారం సావిత్రిబాయి పూలే జన్మదినం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, నాయకులు రాజశేఖర్, పురుషోత్తం, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

**గండీడ్ మేజర్ న్యూస్ :** ప్రముఖ సంఘ సేవకురాలు,భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాల ఏర్పాటు చేసిన వీర వనిత సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను గండీడ్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు బోరు కృష్ణయ్య,ముదిరెడ్డిపల్లి సర్పంచ్ సాయిలు, గోవిందుపల్లి ఉపసర్పంచ్ కురుమయ్య,అంజిలయ్య, వెంకటయ్య, కమలయ్య, అశోక్, పెంటయ్య, రామచంద్రయ్య పాల్గొన్నారు.

**ఉండవెల్లి మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో సీఐటీయూ సిపిఎం కార్యాలయంలో చదువుల తల్లి స్త్రీ జాతి విముక్తి కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప సంస్కర్త, త్యాగశీలి సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మద్దిలేటి మాట్లాడరు. యం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వారి జీవితం స్ఫూర్తిదాయకం అని అన్నారు, ఈ కార్యక్రమంలో హమాలి వెంకట్, రాముడు, అంజి, ఈరన్న, శేఖర్, వెంకటేష్, పెద్ద రాముడు, నాగరాజు, లక్ష్మన్న, తదితరులు, పాల్గొన్నారు.

**నర్వ మేజర్‌న్యూస్:** స్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి మహిళ ఉపాధ్యాయురాలు సమాజానికి గొప్ప ఆదర్శనీయురాలు సావిత్రి బాయి పూలే అని పూలే విగ్రహ వ్యవస్థాపక కమిటీ సభ్యులు మల్లన్ కోటి శంకర్ అన్నారు. బుధవారము సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని రాయికోడు గ్రామంలో మాత్మ సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు మల్లేష్, ఉస్మాన్ లు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జీవితం సమాజానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో పూలే కమిటీసభ్యులు పి.రవికుమార్,యం.గోపాల్, జి.అంజి, కె.శ్రీనివాసులు, యు.రవికుమార్ సర్పంచ్ శ్రీనివాసులు, ఉప సర్పంచ్ తాయన్న గౌడు,గ్రామస్తులు ఆంజనేయులు గౌడ్, సత్యారెడ్డి, అబ్దుల్ జబ్బార్, కె.ఎన్.స్వామి, నారాయణ రెడ్డి, కె.రాజు, మన్సూర్ పాషా, రసూల్, షఫీయోద్దీన్, మైనోద్దీన్, బి.రవికుమార్, నర్వ శేఖర్, భీమేష్, నర్సన్ గౌడ్, ఎసేప్, గ్రామ ఉపాధ్యాయులు రఘువర్మ తదితరులు పాల్గొన్నారు.

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం లో చదువుల తల్లి సావిత్రి బాయీ పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆరెస్ పార్టీ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రి బాయీ పూలే స్త్రీ జాతి విముక్తి కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప సంస్కర్త,త్యాగశీలి సావిత్రి భాయి పూలే అని అన్నారు.

**నర్వ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని నర్వ ప్రాథమిక పాఠశాలలో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు నాగలక్ష్మి, స్వప్నలకు ప్రధానోపాధ్యాయులు మల్లేష్ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో సన్మానించటం జరిగింది. అనంతరం విద్యార్థులకు స్వీట్లను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేష్, ఉపాధ్యాయులు రాజేష్,కురుమూర్తి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

**అయిజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల్ జిల్లా అయిజ పట్టణ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సావిత్రిభాయి పూలే 193 వ జయంతి వేడుకలను మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**దేవరకద్ర మేజర్ న్యూస్:** బుధవారం నాడు దేవరకద్ర అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించుకున్నరు. ఈ కార్యక్రమంలో.మాజీ మార్కెట్ చైర్మన్ దొబ్బలి ఆంజనేయులు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కే. రాజు, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,కోట ప్రదీప్, 5వ వార్డ్ మెంబర్ చేన్నప్ప గారు, కండక్టర్ చిన్న నర్సింలు , వెంకటేష్ వాసు,బాలు, కురుమన్న, రిక్షా అంజి, దండు హనుమంతు, గిడ్డేరాము నవీన్ యాదయ్య బోయశివ తిరుపతి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

**వెల్దండ :** బడుగుల ఆశాదీపం సావిత్రిబాయి పూలే అని స్థానిక సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి. సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్లు శేఖర్. వెంకటయ్య గౌడ్ ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ కార్యదర్శి శంకర్ కోశాధికారి చంద్రయ్య. యూత్ అధ్యక్షులు బొక్కల శీను. నాయకులు లింగం. మల్లయ్య. శ్రీను. శ్రీశైలం. దేవేందర్ .మల్లేష్. బాలకృష్ణ. శ్రీను. శివ. తదితరులు పాల్గొన్నారు.

**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మండలంలోని ప్రాథమికొన్నత పాఠశాల చిట్యాల లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రఘువీర్ మాట్లాడరు. ఈ కార్యక్రమంలో చిట్యాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్ విభీషణ్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేష్ మరియు ఉపాధ్యాయులు సతీష్ కుమార్, వరలక్ష్మి, అనిల్ రెడ్డి, యు రాజు, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
4 జనవరి 2024

## దీపాదాస్ మున్షీని కలిసిన మంత్రి జూపల్లి



**పానగల్ (మేజర్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ గా నూతనంగా నియమితులైన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు దీపాదాస్ మున్షీని బుధవారం హైదరాబాదులోని తాజ్ డెక్కన్ హోటల్ లో రాష్ట్ర అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి జూపల్లి దీప దాస్ మున్షీకి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలపై ఇరువురు చర్చించారు, మంత్రి జూపల్లి కృష్ణారావు వెంట మాజీ ఎంపీ మందా జగన్నాథ్, కాంగ్రెస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ సునీల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** మండలంలో ఉన్న తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వం నుంచి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపడుచుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆమె తెలిపారు. గ్రామ గ్రామాలలో ఉన్న ప్రజలకు 6 గ్యారంటీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎంపీపీ శశికళ, జడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, తాసిల్దార్ భరత్ గౌడ్, డిప్యూటీ తాసిల్దార్ మురళి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కృష్ణయ్య, ఎంపీటీసీలు రోజా జగన్ గౌడ్, మహేందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి, మాజీ ఎంపిటిసి యాదవ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వింజమూరు కొండారెడ్డి, రాము నాయక్, బండి నాగరాజ్, రామస్వామి, గౌస్, వై.రాజు గౌడ్, విక్రమ్ గౌడ్, మనోజ్ ,బాలు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయ్ పులే అందరికీ ఆదర్శం

### - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన సావిత్రీ బాయ్ పూలే జయంతి కార్యక్రమం లో అయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కెసి నర్సింహులు , వైస్ చైర్మన్ గణేష్, కొరమోని వెంకటయ్య, నవ కాంత్, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, సాయిలు యాదవ్, జహంగీర్, ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసులు, రాజు, నగేష్, క్రాంతి కుమార్, ఆజాద్, మన్సూర్, వీరేష్, క్రాంతి, కిషన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత తోటలో అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలలో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ హాజరై సావిత్రిబాయి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు రాయికంటి రాందాస్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సింగిరెడ్డి పరమేశ్వర్, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింలు వైస్ చైర్మన్ గణేష్ కొరమోని వెంకటయ్య, కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, రాము, మునిరుద్దీన్, చిన్న, నాయకులు మంత్రి నరసింహయ్య, కుమారస్వామి, రమేష్, అశోక్, రాజశేఖర్, యాదయ్య, మునిస్వామి మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిత్త నూరు ఇతనాల్ ప్యాక్టరినీ రద్దు చేయాలి

### - ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డికి వినతి



**చిన్నచింతకుంట మేజర్న్యూస్:** చిత్తనూర్ ఇతనల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని టిఎఫ్టియు జిల్లా కార్యదర్శి పి యాదగిరి దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి .మధుసూదన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యే జిఎంఆర్ స్పందిస్తూ ఇట్టి విషయమును ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చేస్తానని చెప్పినట్లు యాదగిరి తెలిపారు ఈ కార్యక్రమంలో ఇతనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు నాగరాజు రాములు తదితరులు పాల్గొన్నారు.

# నిలిచిపోయిన తడి చెత్త పొడి చెత్త వాహనాలు

**- నాలుగు నెలలుగా డ్రైవర్లకు జీతాలు అందడం లేదని విధులకు హాజరుకాని సిబ్బంది**
**- మున్సిపాలిటీలో గృహాలలో పేరుకుపోతున్న చెత్తాచెదారం**
**- సమస్యను పరిష్కరించని పురపాలక కమిటీ - చెత్తను రోడ్లపై పారేస్తున్న మహిళలు**



**అలంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ మున్సిపాలిటీలోని ప్రజలకు ఇబ్బందులు కాకుండా సిబ్బంది సమస్యలను పరిష్కరించాల్సిన అల్లంపూర్ మున్సిపాలిటీ పురపాలక కమిటీ అధికారులు పెడచెవి పెట్టి ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో చాలామంది పారిశుద్ధ కార్మికులు ప్రతిరోజు విధులు నిర్వహిస్తున్నారు. నాలుగు మున్సిపాలిటీలలో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి గద్వాల, ఐజ, వడ్డేపల్లి, మున్సిపాలిటీలలో విధులు నిర్వహించే సిబ్బందికి జీతాలు సక్రమంగా వస్తున్నాయి. పంతులు అలంపూర్ మున్సిపాలిటీ లో విధులు నిర్వహించే కాంట్రాక్టు సిబ్బందికి గత నాలుగు నెలలుగా జీతాలు లేక లబోదిబోమంటూ కుటుంబాలతో ఒక పూట ఉండి లేక తమ జీవితాలను ముందుకు కొనసాగిస్తున్నారు. మున్సిపాలిటీలో విధులు నిర్వహించే అధికారులు పురపాలక కమిటీ ముందు ప్రణాళికలు లేకుండా ఇష్టం వచ్చినట్లు సిబ్బందిని నియమించుకొని వారితో విధులు నిర్వహించుకొని ఎట్టి చాకిరిగా పనులు చేసిన నెలల తరబడి జీతాలు ఇవ్వకపోవడం చాలా విడ్డూరమని విధులు నిర్వహించే పారిశుద్ధ కార్మిక సిబ్బంది ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. సిబ్బందితో మున్సిపాలిటీ లోని ఉన్న డ్రైనేజీ కాలువలను రోడ్ల పరి శుభ్రతను అనేక పనులు చేయించుకొని సక్రమంగా జీతాలు ఇవ్వకపోవడం అధికారుల నిర్లక్ష్యంగా ఉందని మున్సిపాలిటీలోని కొంతమంది ప్రజాసంఘాల నాయకులు అధికారులపై మండిపడుతున్నారు. ప్రధానంగా అల్లంపూర్ మున్సిపాలిటీ లోనే ఉన్న దాదాపు 4వేల నుండి 5వేల గృహాలకు సంబంధించిన చెత్తచెదారం తీసుకువెళ్లడానికి ప్రతి రోజు తడి పొడి చెత్తాచెదారం వాహనాలు గృహాల దగ్గరకు వచ్చి వాహనాలను నడిపే డ్రైవర్లు తీసుకువెళ్తుండే వారు. గత నాలుగు రోజుల నుండి చెత్తాచెదారం కు సంబంధించిన వాహనాలు గృహాల దగ్గరకు రాకపోవడంతో గృహాలకు సంబంధించిన మహిళలు గృహాలలో పేరుకుపోయిన చెత్తచెదారమును రోడ్లపై పారివేస్తుండడంతో ఆ రోడ్లపై వెళ్లే వాహనదారులు ప్రజలు పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుంది. చెత్తాచెదారంతో పేరుకుపోతున్న ప్రదేశంలో క్రిములతో ఆ ప్రాంతం భయంకరమైన వాసన రావడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉన్నది.

**సిబ్బంది జీతాలపై పట్టించుకోని పాలకమండలి...** అల్లంపూర్ మున్సిపాలిటీలోని గత నాలుగు నెలలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది జీతాలపై అలంపూర్ మున్సిపాలిటీ పాలకమండలి పట్టించుకోకపోవడం చాలా విడ్డూరం అని గ్రామంలో నాయకులు పాలకమండలిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెత్త చెదారం తీసుకువెళ్లే వాహనాల డ్రైవర్లు గత నాలుగు రోజులుగా వాహనాలను నడపకుండా పాత మున్సిపాలిటీ కార్యాలయంలో నిలిపివేశారని ప్రతిరోజు ఆయా కాలనీలలో ఉన్న ఇళ్ల ప్రదేశాలలో ఉన్న చెత్త చెదారమును తీసుకు వెళ్లేవారు అని నాలుగు రోజుల నుండి చెత్త చెదారం తీసుకువెళ్లకపోవడంతో మున్సిపాలిటీలోని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పాలకమండలిపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు పాలకమండలి తగు నిర్ణయం తీసుకొని వాహనాలను నడిపే డ్రైవర్లకు కాంట్రాక్ట్ పద్ధతిపై ఉన్నసిబ్బందికి నాలుగునెలల జీతాలుఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

**నిధులు లేక జీతాలు చెల్లించడం లేదు...** కమిషనర్ గోల్కొండ నరసయ్య... మున్సిపాలిటీలోని విధులు నిర్వహిస్తున్న కొంతమంది కాంట్రాక్టు సిబ్బందికి నిధులు లేక నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదు. పట్టణ ప్రగతి కింద ప్రభుత్వం నుండి నిధులు రావడంలేదు వారి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తాం.

## విద్యాశాఖ ద్వారా వచ్చేవిద్యా ప్రణాళికలు ప్రతి పాఠశాల్లో అమలు పరచాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యాశాఖ ద్వారా వచ్చే విద్యా ప్రణాళికలు ప్రతి పాఠశాలలో ఖచ్చితంగా అమలు జరగాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రజావాణి హాల్లో జిల్లా, మండల విద్యా అధికారులు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, గెజిటెడ్ హెడ్మాస్టర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎఫ్.ఎల్.ఎన్., ఉన్నతి, లక్ష్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు శాతం, లైబ్రరీ పుస్తకాల సద్వినియోగం, విద్యా శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రణాళికలను అమలు చేయడంలో విఫలమౌతున్న పాఠశాలల పై సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ ద్వారా ఏదైతే విద్యా ప్రణాళికలు 5వ తరగతి వరకు విద్యార్థులకు కనీస అభ్యసన సామర్థ్యాలు ఎఫ్.ఎల్.ఎన్., 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఉన్నతి, 10వ తరగతి విద్యార్థులకు లక్ష్య కార్యక్రమం అన్ని పాఠశాలల్లో పకడ్బందీగా అమలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల అభివృద్ధి అధికారులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు నిరంతరం తమ పరిధిలోని పాఠశాలలను పర్యవేక్షించాలని ఎక్కడ అలసత్వం జరుగుతుందో గుర్తించి నోటీస్ లు జారీ చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని లేని పక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యార్థులు గత మూడు నెలల్లో 50 శాతం కన్నా తక్కువ హాజరు శాతం ఉన్న విద్యార్థుల వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాల్సిందిగా సూచించారు. గైర్హాజరు అవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు, ఊరి పెద్దలతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సరాసరి హాజరు శాతం 85 శాతం పైన ఉండాలని సూచించారు. కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లు, మండల విద్యా అధికారులు తరచుగా పాఠశాలకు సందర్శించి పర్యవేక్షించాలని ఆదేశించారు. త్వరలోనే 2,3 మండలాల ఉపాధ్యాయులతో కలిపి సమీక్ష సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పాఠశాలలో టీచింగ్ ప్లాన్ ఉండాలని దానిని అమలు చేయాలని సూచించారు. 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ప్రేరణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి. ఈ. ఓ కార్యాలయ అధికారులు, ఎం. ఈ. ఓ లు, క్లస్టర్ హెడ్మాస్టర్ లు, గెజిటెడ్ హెడ్మాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు..

## ప్రజా పాలన దరఖాస్తులను తప్పనిసరిగా స్వీకరించాలి : కలెక్టర్ వల్లూరు క్రాంతి



**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజా పాలన కార్యక్రమంలో బాగంగా ప్రజల నుండి వచ్చే ప్రతి దరకాస్తు ను తప్పని సరిగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు ఆదేశించారు. బుధవారం జిల్లా లో మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో ఏర్పాటు చేసిన 5వ రోజు ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీ ల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా 5వ రోజు ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలలో ఇప్పటి వరకువచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరకాస్తుల స్వీకరణ కార్యక్రమం వార్డు సభ మొదలై నప్పటి నుండి జనవరి 6 వరకు ఉంటుందని,సీరియల్ నెంబర్ ప్రకారంగా దరఖాస్తు లను స్వీకరించాలన్నారు. వార్డు సభల్లో తమ దరకాస్తులను అందజేయని వారు జనవరి 6 వరకు అందజేయాలని తెలిపారు. ప్రజలకు దరఖాస్తు పూరించే క్రమంలో తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. కౌంటర్లు అన్నింటిని పరిశీలించి దరఖాస్తు స్వీకరణ విధానాన్ని పరిశీలించారు. దరఖాస్తు ఫారానికి దరఖాస్తు దారులు రేషన్ కార్డు, అధార్ కార్డ్ జిరాక్స్ లు జత చేసి అట్టి ఫారాన్ని పూర్తిగా నింపి కేటాయించబడిన కౌంటర్లలో సమర్పించాలని వివరించారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. రేషన్ కార్డు లేని వారి కోసం ప్రత్యేక కౌంటర్ లను ఏర్పాటు చేసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు కోసం తెల్లకాగితం పై తమ కుటుంబ సభ్యుల వివరాలు రాసి దరఖాస్తు సమర్పించాలని అన్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రసీదు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహసిల్దార్ హరిక్రిష్ణ ,స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.